

తొలిచూపు

కె. రామలక్ష్మి

పెళ్ళిమండపం కళకళ్ళాడు తూంది. సువిశాలమైన కాంపౌండులో కారాగింది. ముందు అమ్మమ్మ దిగింది. వెనుకనే రేఖా దిగింది. వేసవికాలపు సాయంత్రపు గాలి చెట్ల మంచులోంచి విసురుగానే వీస్తోంది. వేసుకున్న పైటచెంగు గాలిలో కుస్తీపట్టి చేయి తప్పించుకుని వెనక్కి ఎగిరింది. అది వెనకనే వస్తున్న వో అందమైన యువకుడి ముఖానికి అడ్డంగా పడింది. ఎగురుతున్న పైటచెంగుని అందుకునే ప్రయత్నంలో గభాలున వెనక్కి తిరిగింది రేఖ—అప్పుడే చూసింది ఆ యువకుణ్ణి—తొలిసారిగా.

అతనిపేరు తెలియదు. ఊరు తెలియదు. కాని తొలిసారి ఇద్దరి కళ్ళూ కలుసుకున్న క్షణంలో చుట్టూ ప్రపంచం యావత్తూ కరిగిపోయినట్టూ—తను చూడగల్గింది అతనిముఖం ఒక్కటే నన్నట్టూ అనిపించింది రేఖకి. రంగు రంగుల దీపాలమధ్య అతని ముఖం ఎంత కాంతితో నిండి ఉంది.

అమ్మమ్మ గబ గబ నడుస్తోంది పెళ్ళి మంటపంకేసి. వెనకనే నడిచి వెళ్ళింది రేఖ.

అమ్మమ్మకి ముద్దుల మనుమరాలు కావడంతో ఆవిడ దగ్గరే ఉండి పెరిగి పెద్దదైంది. గర్వంగా తనవెంట తిప్పుకొంటూ, 'నా మనమరాలు రేఖ' అంటూ పెద్ద పెద్ద విందులలోనూ, సభలలోనూ సమావేశాలలోనూ పరిచయంచేసే అమ్మమ్మని చూస్తే రేఖకి భయం భక్తి ఎక్కువ. అమ్మమ్మ అటువంటి పేరుగన్న సంఘ సేవిక.

ఏలాగైన సరైన వరుణ్ణి అటు ఎయిఫోర్సులోంచో ఇటు ఆర్మీలోంచో పట్టి మనమరాలుకి కట్టపెట్టాలని అమ్మమ్మ ఆశ.

పెళ్ళిహాలు జనంతో నిండిఉంది. భరత నాట్య ప్రదర్శనం ఒకపక్క జరుగుతోంది. ఇంకోపక్క విందుగుడుస్తున్నారు కొందరు. వెళ్ళేవాళ్ళువెళ్ళి కూర్చుని చూస్తున్నారు. గుంపులు గుంపులుగా నిలబడి కబుర్లు చెప్పుకుంటున్న వాళ్ళు చెప్పుకుంటున్నారు.

'రేఖా అబ్బ! ఎంత అందంగా ఉన్నావే.' అంటూ రేఖని స్నేహితులు చుట్టుముట్టారు. అమ్మమ్మవెళ్ళి విందులో కూర్చుంది... రేఖ కళ్ళు అటూ ఇటూ దేనికోసమో వెతుకుతున్నాయి.

లోపలికి వచ్చాడా యువకుడు కూడా. ఇద్దరు పలకరిస్తున్నా తలూపి తిన్నగా రేఖకేసి నడిచి వచ్చాడు.

'ఏమిటలా బిత్తరపోతున్నావు? కెప్టెన్ భాస్కర్ తెలియదా? ఉండు పరిచయం చేస్తాను' అంటూ వద్దంటూన్నా వినకుండా 'భాస్కర్ కమ్ హియర్' అంటూ కేక వేసింది రాధ. అందుకోసమే ఎదురు చూస్తున్నట్టు ముందుకు వచ్చి రేఖ ఎదుట నిలచాడు కెప్టెన్. 'రాధా నీ స్నేహితురాల్ని పరిచయం చేస్తావా?' అన్నాడు రేఖమీదనుంచి దృష్టి మళ్ళించకుండానే.

'అందుకే నే పిలిచింది. రేఖ నాతో చదువుకుంది. కాని ఇప్పుడు అమ్మమ్మ సెక్రటరీగా ఉంటూ చదువుకి స్వస్తి చెప్పింది. రేఖా ఇతను భాస్కర్. కెప్టెన్. నాకు దూరపు బంధువుగూడా.' అని పరిచయాలు ముగించేలోగానే రాధని ఎవరో కేక వేశారు. బాప్పు హెయిర్ విదిలించి 'ఇప్పుడే వస్తాను, మాట్లాడుతూ వుండండి' అంటూ వెళ్ళిపోయింది.

'రా, నాట్యంలో చివర కూర్చుని మాట్లాడుకుందాం' అన్నాడు భాస్కర్.

'అమ్మమ్మ...' అంది నెమ్మదిగా రేఖ.

'ఆవిడ కళ్ళపడని స్థలం ఖాళీగానే వుంది' అంటూ రేఖని నడిపించుకు వెళ్ళాడు భాస్కర్.

'నిన్ను చూసిన క్షణంనుంచీ నా కళ్ళు

కించెం కనబడ్డం లేదు' అన్నాడు నెమ్మ దిగా. జతిస్వరం జోరులో ఎవరికీ యెవరి మాటలూ వినబడడం లేదు. విస్ఫారిత కళ్లతో అతన్ని చూసింది రేఖ.

ఆ కళ్లలోని భావం ఎప్పుడో అర్థం చేసుకున్నాడు భాస్కర్. మృదువుగా ఆమె చేయి తీసుకుని తన చేతుల మధ్య పెట్టు కున్నాడు

'హలో అని నిన్ను పలకరించగానే ఈ రోజు వృధాకాలేదు' అనిపించింది తెలుసా? నీతో ఏకాంతంగా గడపడానికి ఓక్షణమైనా లభ్యం అవుతుందా లేదా అని భయ పడ్డాను' అన్నాడు.

'అందరిమధ్యా ఉంటూనే గోప్యంగా మాట్లాడ్డం నేర్చుకోవాలి. నేనూ రాధా అంతే చేస్తాం ... అయితే రాధ నన్ను పూర్తిగా అర్థంచేసుకున్న స్నేహితురాలు' అంది క్రీగంట అతన్నిచూస్తూ.

''ఇందాక హలో అన్న దాని అర్థం గ్రహించలేదా నువ్వు?' 'దొంగా, తొలి చూపులోనే నన్ను బానిసను చేసుకున్నావు' అని దాని అర్థం'' అంటూ నవ్వాడు భాస్కర్.

ఇంతలో అమ్మమ్మ దృష్టి తనపై పడడం గమనించిన రేఖ కొంచెం భయ పడింది. 'అమ్మమ్మ చూస్తోంది. మనకు కూడా కూర్చుందుకు రాధనస్తే బాగుం డును' వినీ వినిపించనంత నెమ్మదిగా అంది రేఖ.

'నువ్వు పూర్తిగా మీ అమ్మమ్మ అధీ నంలో ఉన్నావా? ఆమె మెప్పుపొందాలంటే ఏం చెయ్యాలి?' కుతూహలంగా అడిగాడు.

'గొప్పవాడు కావాలి. హోదాలో ఉండాలి. గొప్పగొప్పవారితో భుజం కలిపి తిరగగలగాలి. యింకా...'

రేఖమాటని మధ్యలోనే ఆపి—

'చాలు. వాటిలో ఏ ఒక్కటీ నాకులేదు. మరి నిన్ను అడగాలంటే ఏం చెయ్యాలి రేఖా? అసలావిడ నన్ను చూస్తోందంటావా?' నవ్వేసి ఊరుకుంది రేఖ—

అమ్మమ్మ లేచింది. రేఖ తనూ లేవడానికి సిద్ధపడింది. జనాన్ని తప్పించు కుంటూ బయిటికి వస్తోంది

'మళ్లీ ఎప్పుడు దర్శనం' ప్రాధేయ పడు తున్నట్టు అడిగాడు రేఖచెయ్యి వదల కుండా.

'రేపు రాధవాళ్ల ఫామిలీతో పిక్నిక్ ఉంది.' అంటూ నిలబడింది రేఖ.

'థ్యాంక్యూ. ఇకమీదట రాధారావుకుటుం బాన్ని పట్టుకు వేలాడుతాను. వాళ్లెక్క డికి వెడితే అక్కడికల్లా నేనూ సిద్ధం అవుతాను. నిన్ను నలుగురిలోపాటు చూసే అవకాశమేనా దొరుకుతుంది. ఏం రేఖా?' దీనంగా అడిగాడు.

'అలాగే-నే వె డ తా ను' అంటూ భాస్కర్‌ని తప్పించుకుని అమ్మమ్మ కేసి నడిచింది రేఖ—అటే చూస్తూ కూర్చున్న భాస్కర్‌కి కాలం స్తంభించిపోయి నట్టయింది.

'ఇక వెళ్లిపోదామా అమ్మమ్మా!' అడిగింది అమ్మమ్మ మోచేతిదగ్గర నిల బడుతూ.

'నీ కోసమే చూస్తున్నానురా' అంటూ రిసెప్షనులో యిస్తున్న పంచీ అందుకుని అందరినీ పలకరించుకుంటూ కారుకేసి నడి చింది. వెనకనే రేఖ నడిచింది.

ఆమె మనస్సు ఎక్కడో ఉంది.

మేఘాలమీద న డు స్తు న్న ట్టుంది. కాళ్లకి భూమి తగలడంలేదు.

చెవులేవేవో తీయని మాటలని విని పిస్తున్నాయి.

కళ్లు వింత వెలుగుతో ఆకాశంమీద వెలుగుతున్న నక్షత్రాలలాగా మెరుస్తు న్నాయి.

అమ్మమ్మ వెనకనే కారెక్కి కూర్చుంది రేఖ.

'నీతో మాట్లాడుతున్న కుర్రా డెవరు?' ఉరమని పిడుగులాగా అడిగింది అమ్మమ్మ. ఊహల మేఘాలలో తేలియాడు తున్న రేఖ ఒక్క ఉదుటున నేలమీదకొచ్చి పడింది.

'నాకు తెలియదమ్మమ్మా రాధారావు వాళ్లకి దూరపు చుట్టంట' అంది.

'మేజర్‌రావు పదిసార్లనా అన్నాడు నాతోటి. అది మంచిదే అయిందిలే. ఎలా గేనా రావుదృష్టి నీకేసి మళ్లాలన్నా నా ఎత్తులో పూర్ క్రీచర్ పాన్ అయాడు' గట్టిగా నవ్వింది అమ్మమ్మ.

అదరిపడింది రేఖ.

'ఏమిటమ్మమ్మా? మేజర్‌రావు విడో యర్ కదూ?' అడిగింది.

'అయితేనేం కుర్రాడు. అందగాడు ఆస్తి మంతుడు. అతడెంతటి శ్రీమంతుడో నీకే మైనా ఐడియా ఉందా?' రేఖ ఆశ్చర్యా కత్యానికి నొచ్చుకుంది అమ్మమ్మ.

'అయినా ప్రేమ లేనిచోట నేను పెళ్లి చేసుకోలేను అమ్మమ్మా' అంది.

'సిల్లీ, ప్రేమ అదేవస్తుంది మిగతావి అలా సులభంగా వస్తాయి? ... అంతా రాజాలూ రాణీలూ అవరు. అందుకే నా ఎత్తుకి భాస్కర్ పావుకింద చక్కగా కుదిరాడనుకో' అం టూ సంతోషంగా నిట్టూర్చింది అమ్మమ్మ.

'బైదిబై రేపు రాధా వాళ్లతో పిక్ నిక్ వెడతావు కదూ? రావుకూడా వస్తాడు. మర్యాదగా మాట్లాడి మంచి ఉద్దేశ్యం కలిగేలా చూసుకో. ఎలాగా మనింటికి రావా లనీ నాతో మాట్లాడాలనీ అన్నాడులే. అప్పుడడుగుతాడు నిన్ను తనకిచ్చి చెయ్యా లని. ఆ అదృష్టం నీకు రాసి పెట్టాలి' అంది అమ్మమ్మ.

కారు ఇల్లు చేరేసరికి రేఖతో ఉత్సా హం పూర్తిగా హరించిపోయింది. రాత్రి నిద్రలో మెలుకువలో భాస్కర్ మాటలు వినిపించాయి. కళ్ల వెలుగులు జిగేలుమనిపిం చాయి. కాని అమ్మమ్మ మాటలు ములుకు ల్లాగా గుచ్చుకోసాగాయి. ఆ రాత్రి రేఖ కలత నిదరే అయింది.

* * *

ఉదయం లేచేసరికి అందెమ్మ వచ్చి 'లేండి రేఖమ్మగారూ, అమ్మమ్మగారు యింకా లేవలేదు' అని లేపింది.

'ఏం అందెమ్మా, ఒంట్లో బాగాలే దేమో చూశావా?' లేస్తూ అడిగింది రేఖ.

'జలుబు చేసి జ్వరం వచ్చిందిటమ్మా. పడుకునే వున్నారు. మిమ్మల్ని పెందరా లేపమన్నారు' అంది అందెమ్మ.

ఎందుకో తెలియదు గాని 'హమ్మయ్య' అనుకుంది రేఖ. రాధ వాళ్ల పిక్నిక్‌కి అ మ్మ మ్మ రా ద నే కా బో లు! స్నానంచేసి టిఫిను ముగించి అమ్మమ్మ దగ్గరికి పరుగెత్తింది రేఖ. మనస్సు ఏమిటో మహతేలికగా హాయిగా ఉంది.

'ఏం అమ్మమ్మ, మరెలా నువ్వు రావా? పోనీ మానేద్దామా?' ఒకే ఊపిరితో అన్ని ప్రశ్నలూ వేసేసింది.

'నేనెలా వస్తానే యీ రొంపతో. నువ్వు వెళ్లు. వచ్చేప్పుడు మేజర్‌రావు నిమ్ము

చింపేస్తాడులో అని పర్మిషన్ ఇచ్చేసింది.

పది నిముషాలలో అందంగా అలంకరించు 'కొని పురివిప్పిన నెమలిలాగా కారులో అడుగుపెట్టింది రేఖ.

కారు రాధా వాళ్ళింటిముందు ఆగిందాకా ఏం ఆలోచించిందో కూడా గుర్తులేదు. డ్రైవరు తలుపు తెరిచాడు.

'అమ్మయ్య, వచ్చావా ? నీ కోసం భాస్కర్ కాలుకాలిన పిల్లిలాగా తిరుగుతున్నాడు. ఓ కాలిమీద కొంతసేపు, ఇంకో కాలిమీద కొంతసేపూ, దృష్టేమో వీధి గుమ్మం వైపు!'' నవ్వుతూ ఆహ్వానించింది రాధ.

రెపరెపలాడుతున్న హృదయంతో డ్రాయింగు రూములో అడుగెట్టింది రేఖ.

'వచ్చావా??' అంటూ మెరిసే కళ్ళతో ముందుకి వచ్చాడు భాస్కర్

'మనం మాట్లాడుకోవలసింది ఎంతో ఉన్నప్పుడిలా గుంపులోపడి కాలం వృధా చేస్తావా రేఖా?' ప్రాధేయపడ్డాడు భాస్కర్. 'ఎలాగ? అందరిమధ్యా ఉండి గోప్యంగా మాట్లాడుకోవాలంతేగాని...'

'మరిందాకా నేనన్న 'వచ్చావా' అన్న దానికి అర్థం ఏమిటనుకున్నావు రేఖా — రేఖా నువ్వు చాలా అందంగా ఉన్నావు. తొలి వసంత పికంలా ఉన్నావు. ప్రేమ గీతపు పల్లవిలాగా ఉన్నావు చిర విరహాగ్నిలో మగ్గిన నా శరీరానికి నిండైన కౌగిలిలా ఉన్నావు' అని అర్థం. తెలియలేదా!?' అన్నాడు భాస్కర్— రేఖ చెవులు

తొలి చూపు

రెండూ పట్టుకుంటూ.

అమ్మమ్మ రాకపోవడంతో పెద్ద వాళ్ళు తప్పించుకున్నారు — రాధా రేఖ భాస్కర్ ఇంకో ముగ్గురు మిగిలారు. అందరూ సర్దుకునేలోపల రేఖని తన కారులో ఎక్కించుకు ముందుకు సాగాడు భాస్కర్.

మహాబలిపురం — ఎన్నోసార్లు చూసినదే కాని చేతిలో చేయి వేసుకుని ఏకాంతంలో అర్థంలేని యింకెవరికీ అర్థంగాని ప్రేమమాటలు మాట్లాడుకుంటూ వాళ్ళవెంట నడవడానికీ, ఇసకలో, షోర్ టెంపుల్ వెనకాలా కూర్చుందుకు ఎంతో బాగుంటుంది. అందుకే ప్రేమికులకి ఏకాంతాన్ని కోరుకునేవారికీ మహా బలిపురమే— పిక్నిక్‌కి వెళ్ళడం అంటే !

రేఖా, భాస్కర్ గుండెలు నిండేలా మాట్లాడుకున్నారు.

'నేను అమ్మమ్మకి చెప్పేస్తాను భాస్కర్, నిన్ను తప్పించి ఇంకెవరినీ పెళ్ళి చేసుకోను' అంది అతని హృదయం మీద వాలిపోతూ.

'నువ్వు నన్ను పెళ్ళి చేసుకోకపోతే నేనసలు పెళ్ళేచేసుకోను రేఖా ఇంకో స్త్రీని ఈ కళ్ళతో చూడను' అన్నాడు ఆవేశంగా రేఖను తన కౌగిట పొదవుకుంటూ.

ఎంతో హాయిగా కాలంగడిపి నిస్త్రాణగా యిల్లు చేరింది. తొలి ప్రేమ బరువుతో వాలిన కళ్ళతోవస్తున్న రేఖనుచూసి ఆత్రంగా అమ్మమ్మ అడిగింది ఎలా గడిపావు రేఖా యీరోజు?' ఆమెకి మేజర్ రావు వచ్చాడో లేదో తెలుసుకోవాలని కోరికగా ఉంది.

'నువ్వు రాలేదని రాధావాళ్ళ అమ్మగారూ అత్తయ్యగారూకూడారాలేదమ్మమ్మా. మేమేవెళ్ళి కాస్సేపు తిరిగివచ్చాం' అంది ఏమంత ఉత్సాహం కనబడనీయలేదు.

హృదయంలో వేయికోయిలలు పాడుతున్నా నిశ్శబ్దంగా కాలంగడుపుతున్న రేఖ ఏదో దాస్తోందని గ్రహించింది అమ్మమ్మ. కాని అవకాశంకోసం ఎదురుచూస్తోంది.

* * *

ఆరోజు హాల్లో రేఖని అడ్డగించి రహస్యంగా అందెమ్మ అంది. 'అమ్మాయిగారూ పొద్దుటినుండి ఓ కుర్రాడు కాలుకాలిన పిల్లిలాగా మన రోడ్డు మొగని తిరుగుతున్నాడు. మీ కోసం లాగుంది.' అంది లాలోచీగా నవ్వుతూ

ఇంతట్లోనే తలుపుతట్టి హాల్లోకి అడుగుపెట్టాడు భాస్కర్

'మీ అమ్మమ్మ గారిని కలుసుకోవాలని వచ్చాను రేఖా.చెప్తావా'అంటూ దగ్గరే ఉన్న కుర్చీలో కూలబడ్డాడు అతనో నిర్ణయానికి వచ్చినట్టు ఎంతో ధైర్యంగా వున్నాడు. అందెమ్మ వెళ్ళి అమ్మమ్మని పిలుచుకు వచ్చింది రేఖ వెళ్ళిపోయి గది అవతల తలుపుదగ్గర నిలబడింది కొట్టుకుంటున్న గుండెల చప్పుడు చెవుల్లో భూకంపంలాగా ధ్వనిస్తోంది.

'నమస్కారమండీ,' అంటూ లేచి నిలబడ్డాడు భాస్కర్—అమ్మమ్మ హాల్లోకి రాగానే లేచి నిలబడుతూ.

'కూర్చో...ఏం మాట్లాడాలని?' గంభీరంగా ఉన్న అమ్మమ్మ కంఠస్వరంలోని కాఠిన్యానికి గుమ్మం అవతల నిలబడిన రేఖ అదిరిపడింది.

'నేను మీ రేఖని వివాహం చేసుకోవాలని కోరుతున్నాను మీతో ముఖాముఖీ మాట్లాడి వెళ్ళాలని వచ్చాను' భాస్కర్ కూడా గంభీరంగా అన్నాడు.

చాలా తేలికగా, హేళనా పూర్వకంగా నవ్వేసింది అమ్మమ్మ.

'మా రేఖనా ? నువ్వా ? పెళ్ళి చేసుకోవాలని కోరుతున్నావా ?...రేఖ కూడ



అదే కోరుతోందా ?'

'మేం ఇద్దరం ఒకరినొకరం ప్రేమించుకున్నాం. మీరు అనుమతిస్తే ఎంత త్వరగా వీలయితే అంత త్వరలో పెళ్ళి చేసుకోవాలని కోరుతున్నాం...' ఇంకా ఏదో చెప్పబోతున్న భాస్కర్ మాటకి అడ్డు వచ్చి—

'నీ మాట్లాడ్డం అయిపోయిం దను కుంటాను. నువ్వలాంటి ఆలోచన విరమించుకోవడం ఇద్దరికీ శ్రేయస్కరం. రేఖకి ఐశ్వర్యవంతుడూ హోదాలో ఉన్నవాడూ వరుడు ఎప్పుడో నిర్ణయం అయిపోయాడు. నీకు రేఖ చెప్పలేదా?' తీవ్రంగా అడిగింది అమ్మమ్మ.

ఆ పచ్చి అబద్ధానికి అదిరిపడింది రేఖ. ఒక్క ఉరుకున హాల్లోకి వచ్చి భాస్కర్ సరసన నిలబడుతూ,

'అది అబద్ధం భాస్కర్. నేను నిన్ను తప్పించి ఎవరినీ పెళ్ళి చేసుకోను. నిన్నూ నన్నూ ఎవరూ వేరు చేయలేరు' అంటూ అతని గుండెలమీద తల ఆన్చుకుంది.

'రేఖా, నీకు సిగ్గు కూడా వేయడం లేదా ? నీ ప్రవర్తనకి నా తల సిగ్గుతో వాలిపోతూంది. బొత్తిగా బరితెగించిన ఆడపిల్లని ఏ మగవాడూ గౌరవించడని తోచ లేదా ?' గట్టిగా అరిచింది అమ్మమ్మ.

'అమ్మమ్మా, మేం పెళ్ళిచేసుకుంటాం. నువ్వు ఒప్పుకున్నాసరే, లేకున్నాసరే. భాస్కర్‌కి ఏం లోటని?' నిలదీసి అడిగింది రేఖ.

'నీకాలోటు తెలియకపోవడంలో ఆశ్చర్యం లేదు రేఖా, నువ్వు ముందు లోపలికి వెళ్ళు' అంది ప్రశాంతంగా అమ్మమ్మ.

వెక్కివెక్కి ఏడుస్తూ లోపలికి నడిచింది రేఖ. వెడుతూ వెడుతూ వెనక్కితిరిగి దెబ్బ తిన్న లేడిపిల్లలాగా భాస్కర్‌కేసి చూసింది.

'నన్ను జ్ఞాపకం ఉంచుకో. నన్ను మరిచి పోకు భాస్కర్. నన్ను మరచి పోకు' అంటూ లోపలికివెళ్ళి మంచంమీద వాలిపోయింది.

అలా ఎంతసేపు గడిచిందో తెలియలేదు రేఖకి. తెలివివచ్చేసరికి మధ్యాహ్నం దాటి నట్టుంది. ఎండ తీవ్రంగా ఉన్నా కిటికీ తెరలు గాలికి కదలాడుతున్నాయి. అందెమ్మ లోపలికి వచ్చింది — చేతిలో పండ్లరసం గ్లాసు పట్టుకుని 'అమ్మాయిగారూ,

ముత్యాలవంటి,

తెల్లని పలువరస...
సులభమైన డెంటానిక్ పద్ధతి ద్వారా మీరు అందమైన తెల్లని దంతములను, ఆరోగ్యకరమైన చిగుళ్లను పొందగలరు.

పొడా, మరియు క్లోరోఫిల్‌తో లభించును



బెంగాల్ కెమికల్స్.
డెంటానిక్
అంటిసెప్టిక్ టూత్ పౌడర్
కలకత్తా * బొంబాయి * కాన్పూర్ * ఢిల్లీ

ఓం! తత్! సత్!



సుఖ జీవిత సేవ
"సిద్ధవైద్యమహిమ"
సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము
కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులు గారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)
దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దుర్లు, పొట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురులు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టవడుట, చూచుటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 11/- తపాలా ఖర్చు రు. 2-50
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.5/- తపాలా ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులు & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)



దీన్నే డక్‌బిల్ అంటారు. బాతు ముక్కులాంటిది ఉండడమే దీనికి కారణం. ఇది స్తన్యజీవి అయినా, పిల్లలను కనకుండా గుడ్లుపెట్టడం దీని ప్రత్యేకత. సుమారు 2 అడుగుల పొడవున్న దీని శరీరంమీద, స్తన్యజీవులకు మల్లే వెంట్రుకల కప్పు—ఊదారంగుది—ఉంటుంది. బాతులకు మల్లే కాలివేళ్లమధ్య చర్మం ఎదిగింది. ఈతకు ఇది ఎంతో అనువు.

ప్లాటిపస్ తూర్పు ఆస్ట్రేలియా, టాస్మేనియాలో నివసిస్తుంది. నది వడ్డున భూమిలో లోతుగా బొరియలు చేసుకొని నివసిస్తాయి. ఒక ద్వారం నీటిలోకి, వేరొకటిపైన భూమి మీదకు ఉండడంవల్ల, అవసరమైతే బయటకు కనబడకుండానే నీటిలోకి పోగల్గుతుంది. లోన గడ్డి కర్రలతో గూడు కట్టుకొంటాయి. ఒక మగ ఆడకలిసి నివసిస్తాయి. 2 నుండి 4 వరకు గుడ్లు ఉంటాయి వెంట్రుకలు లేని, చిన్నపిల్లలు బయటకు వచ్చాక, పాలకని, తల్లి, తోకతో స్తనాలకు పిల్లలను ఒత్తుకొంటుంది.

చక్కగా ఈదగల్గే వీటికి ఇతరత్రా రక్షణ శక్తులు తక్కువ. అయితే మగదాని వెనుకకాళ్లకు, ఒక విష ఆయుధం ఉంటుంది. వాటి గూడు మార్గాలలో ఇతరజంతువులు రాకుండా అడ్డు పెట్టుకొంటాయి.

రెండుమూడు అంగుళాల పొడవుండే, 'బాతు' ముక్కుతో, నీటి అడుగున మట్టికెలికి వానపాములు, నత్తలు, పురుగులు తింటాయి. విపరీతంగా తినడం దీనిలక్షణాలలో ఒకటి.

చిన్నవాటికి దంతాలున్నా, పెద్ద వాటికి అవి రాలిపోయి విసురు రాళ్ల లాగా వేరే కొన్ని ఎదుగుతాయి! అంతే కాక సామాన్యంగా ఇతరస్తన్య జీవుల లాగా వీటికి చెవి డిప్పలు ఉండవు!

తొలి చూపు

ఇదేనా తాగండమ్మా, శోషవచ్చి అలాగే నిద్రపోయారు' అంది చెదిరిన రేఖ ముంగురులు సవరిస్తూ.

'అందెమ్మా, భాస్కర్ వెళ్లిపోయాడా? అమ్మమ్మ ఏమంది?' ఆత్రంగా అడిగింది.

'అబ్బాయిగారు వెళ్లిపోయారమ్మా' దీనంగా అంది అందెమ్మ

'మంచి బాబులాగా ఉన్నాడు. పాపం!' అంది.

'అమ్మమ్మ ఏమందీ?'

'మీ మనసు మారకపోతుందా! నేను అప్పటిదాకా ఉంటానన్నా'రాయన. యీ ఆవిడగారు ముఖంమీదే నవ్వేసింది. అంతేకాదు— 'నా మనస్సు మారడం సంగతి అటుంచు ముందు నీ సంగతి చూసుకో. మళ్లీ రేఖని కలుసుకున్నట్టుగాని మాట్లాడినట్టుగాని తెలిస్తే నీకూ మర్యాదకాదు, నాకూ మర్యాద కాదు' అంటూ లేచి చక్కా వచ్చేశారు... అబ్బాయిగారేమో, అలాగే చాలాసేపు కూర్చుండిపోయారు. నేను ఇటూ అటూ అక్కడే తిరిగాను—బాబేదో చీటీ రాసి యిచ్చాడు—యిందు' అంటూ బొడ్డులో దాచిన చీటీతీసి యిచ్చింది.

ఆత్రంగా ఆచీటీ అందుకుని విప్పింది రేఖ. కళ్లనీళ్లు వరచుకుని అక్షరాలు సరిగ్గా కనబడలేదు 'ఎప్పటికేనా నీ వాణ్ణే నిన్ను మరిచి బ్రతకలేను రేఖా ఆ సంగతి మరిచిపోకు. జీవితాంతం నీకోసం ఎదురు చూస్తాను. అంటూ తన హృదయం విప్పి కాగితంమీద పరిచాడు భాస్కర్. మళ్లీ ఎక్కడినుంచో దుఃఖం పెల్లుబికి వచ్చింది రేఖకి. తలగడాలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ పడుకుంది.

* * *

అమ్మమ్మకి పెద్ద సొసైటీలో ఉన్న పలుకుబడి రేఖకి తెలియనిది కాదు. వారం రోజులలోపలే ఆనోటా ఆనోటా మేజర్ రావు రేఖని ప్రేమిస్తున్నాడన్న వార్త వ్యాపించిపోయింది. రేఖ స్నేహితులు వచ్చి అడిగిపోతున్నారు. వేళాకోళాలు చేస్తున్నారు. రేఖ చిత్తరపోయింది—యీ వార్తవిని. చాలా మంది దగ్గిర ఖండించింది. కాని ఏం లాభం? అమ్మమ్మ పట్టుదలముందు ఉపాయాలముందు రేఖ ఏడుపు, బాధ అంతా వృధా. ఏడవడం తప్పించి ఏం చేయ

లేకపోయింది. రాధకి అందెమ్మచేత కబురంపింది. భాస్కర్‌ని చూసి మాట్లాడి మేం వెళ్ళిపోడానికి సహాయం చెయ్యలేవా? అని అడిగింది.

రాధ ఆరోజు సాయంత్రమే భాస్కర్ కోసం వెళ్ళింది. కాని అతని యిల్లు తాళం వేసి ఉంది. ఆవార్త రేఖకి అందచేసింది. ధైర్యం చిక్కపట్టుకోమని చెప్పిపంపింది.

భాస్కర్ మళ్ళీ రేఖని ఒప్పించాలని గాని కలుసుకోవాలనిగాని ప్రయత్నించలేదు. అన్నీ సిద్ధం చేసుకుని వచ్చి రేఖని తీసుకు వెళ్ళిపోవాలని అతని ఉద్దేశ్యం.

మేజర్‌రావుకి అమితమైన ప్రోత్సాహం యిచ్చి రేఖంటే పడిచచ్చేలా తయారు చేసింది అమ్మమ్మ. త్వరలోనే పెళ్ళిచేసుకుంటాను. మళ్ళీ నాకు ట్రాన్స్‌ఫర్ వచ్చేలా ఉంది. అని తొందరపడ్డాడు రావు. అమ్మమ్మకి కావలసింది అదే. ఆమె సింపుల్‌గానూ హుందాగాను రేఖ పెళ్ళిచేయాలని నిర్ణయించి అన్నీ సిద్ధం చేస్తోంది.

మటి బొమ్మలాగా అన్నీ చూస్తూ ఊరుకున్నరేఖ ఒకరోజు అతి ఉత్సాహంగా తయారైంది. అమ్మమ్మతో సరదాగా కబుర్లుచెప్పి రాత్రి పడుకుందుకు వెళ్ళింది. అమ్మమ్మ కూడా చాలా సంతోషించింది—రేఖ మనస్సు మార్చుకున్నందుకు. కాని రేఖ లోతు గుండెలోకి మూర్ఖత్వం మూర్తీభవించిన అమ్మమ్మ ఎలాగ చూడగలదు?

రాత్రి తృప్తిగా పడుకుందుకు వెళ్ళిన రేఖ ఉదయం లేవనే లేదు. సాధారణంగా తొమ్మిది గంటలదాకా పడుకొంటుందని ఎవరూ లేపలేదు.

కాని కింద భాస్కర్ వచ్చాడు. అమ్మమ్మతో తీవ్రంగా వాదిస్తున్నాడు. ఈ హడావిడి చూసి అందెమ్మకి తోచింది రేఖమ్మని లేపి తీసుకురావాలని. ఆదరాబాదరాగా రేఖ పడక గదిలోకి వెళ్ళింది. ప్రశాంతంగా ఒత్తిగిలి పడుకుని వుంది రేఖ. 'అమ్మాయిగారూ, ఆ బాబుగారు వచ్చారు' అంటూ రహస్యంగా లేపింది. కాని రేఖ కదలలేదు. మళ్ళీ పిలిచింది అందెమ్మ. తట్టి లేపింది. చల్లగా తగిలింది రేఖ చేయి. 'అమ్మాయిగారూ... అమ్మగారూ' అంటూ గట్టిగా కేకలు పెడుతూ హాల్లోకి వచ్చిపడింది.

'ఏమైంది?' గట్టిగా కసిరింది అమ్మమ్మ.

'అంతా అయిపోయిందమ్మా, రేఖమ్మ ప్రాణాలు తీసుకున్నట్టుంది' అంటూ ఏడ్చేసింది అందెమ్మ.

అమ్మమ్మ మేడమీద గదిలోకి నడిచారు. భాస్కర్ మారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

భయంకరమైన నిశ్శబ్దం తాండవించింది ఆ యింట్లో.

ఆ సాయంత్రమే ఆ నిశ్శబ్దం ప్రతిధ్వనించింది. కాప్టన్ భాస్కర్ కణతపై కాల్చుకుని చచ్చి తన యింట్లో పడివున్నాడన్న వార్త చూసి...రాధ మూగవోయింది. ఆ క్షణం రాధతో పాటు ప్రకృతి అంతా మూగవోయింది. ●



ఆ జలుబును అరికట్టుండి!

అమృతాంజన్ ఇన్‌హేలర్

నిరపాయముగా, త్వరగా ముక్కుపడిశమును పోగొట్టును. తలంకీతలమును నివారించును. తుమ్ములను నిలుపును. చేతసంచి కోడానికి అనువైనది. మలభంగా వాడవచ్చు, తక్కువ ఖరీదు ఎల్లప్పుడు మీ వద్ద ఉంచుకోండి.

తయారుచేయువారు
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4.